పది విద్యార్థులకు ప్రేరణ తరగతులు

ఆర్కేపురం, ఫిబ్రవరి 13 : ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని మల్కాజిగిరి ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు అన్నారు. గురువారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలోని ఎస్సీ వసతి గృహాల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కొత్తపేటలోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మార్చిలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఉత్తీర్ణత సాధించేందుకు మెళకువలతో కూడిన పలు అంశాలపై విద్యార్థులకు మానసిక వ్యక్తిత్వ నిపుణుడు సీహెచ్.బాలకృష్ణ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని సబ్జెక్టులు క్షుణ్ణంగా అవగాహన చేసుకొని ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధంగా కావాలని సూచించారు. సోషల్ మీడియాకు, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. సమాజంలో విద్యతోనే మంచి గుర్తింపు లభిస్తుందని ఆదిశగా విద్యార్థులు ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జె.రామారావు, ఇబ్రహీంపట్నం ఏఎస్‌డబ్ల్యూఓ కుసుమ లావణ్య, చేవెళ్ల ఏఎస్‌డబ్ల్యూఓ వెంకట్, జిల్లాలోని వివిధ వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

బీఫార్మసీ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీ ఫార్మసీ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీ ఫార్మసీ (పీసీఐ) మొదటి, మూడు, అయిదు, ఏడో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 4 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు.

మార్కెట్‌లో ధరల స్థిరీకరణకు చర్యలు

మార్కెటింగ్‌శాఖ ప్రధాన కార్యాలయపు సంయుక్త సంచాలకులు రాజశేఖర్ రెడ్డి



మలక్‌పేట మార్కెట్‌లో పర్యటించి, వివరాలు తెలుసుకుంటున్న మార్కెటింగ్‌శాఖ ప్రధాన కార్యాలయపు సంయుక్త సంచాలకులు రాజశేఖర్ రెడ్డి

మలక్‌పేట, ఫిబ్రవరి 13: వ్యవసాయ మార్కెట్‌లో ధరల స్థిరీకరణకు మార్కెటింగ్ శాఖ అధికారులు పర్యటిస్తూ పర్యవేక్షించడం జరుగుతుందని మార్కెటింగ్‌శాఖ ప్రధాన కార్యాలయపు సంయుక్త సంచాలకులు కె.రాజశేఖర్ రెడ్డి తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు గురువారం మలక్‌పేట మార్కెట్‌లో మార్కెట్ ఉప సంచాలకులు దామోదర్, గ్రేడ్ వన్ కార్యదర్శి చిలుక నరసింహారెడ్డిలతో కలిసి ఆయన పర్యటించి.. ధరల విషయమై పలు సూచనలు చేశారు. రైతులు సరుకును మార్కెట్‌కు తెచ్చే ముందు అధికారులను, కమీషన్ ఏజెంట్లను అడిగి ధరలను తెలుసుకోవాలన్నారు. గతేడాదికన్నా ఈ సంవత్సరం మిర్చి ధరలు కొంచెం తగ్గిన మాట వాస్తవమేనని, అందుకు పలు కారణాలు ఉన్నాయని అన్నారు. అలాగే కొన్ని కేటగిరీల్లో గతేడాది కంటే ఈ ఏడాది ఎక్కువ ధరలు ఉన్న మాట కూడా అంతే వాస్తవమని అన్నారు. ధరలు అనేవి డిమాండ్, సప్లైమీద ఆధారపడి ఉంటాయని, మార్కెట్లకు దిగుమతులు పెరిగి ఎగుమతులు తగ్గినప్పుడు ధరలు తగ్గుతాయని, అదేవిధంగా ఉత్పత్తులు పెరిగి డిమాండ్ తగ్గినప్పుడు కూడా ధరలు తగ్గుతాయని, ఎగుమతులు చేసే దేశాల్లో నిలువలు ఎక్కువగా ఉన్నప్పుడు కూడా ఎగుమతులు తగ్గి ధరలు తగ్గుతాయని తెలిపారు. మార్కెట్‌కు తెచ్చే సరుకు మీద ఆధారపడి కూడా ధరలు తగ్గే అవకాశం ఉంటుందని, సరుకు నాణ్యతగా లేనప్పుడు ధరలు తగ్గుతాయని, సరుకుపై రసాయనాలు పిచికారి చేసుకుని తెచ్చినప్పుడు ఆ వాహనాలు తిరస్కారానికి గురవుతాయని, అలాంటి సమయాల్లో ధరలు తగ్గే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఎగుమతి చేసే దేశాల్లో సరుకు నిలువలు ఎక్కువగా ఉన్నప్పుడు కూడా ధరలు తగ్గుతాయని, మార్కెట్‌లో దిగుమతులు ఎక్కువై ఎగుమతులు తగ్గినప్పుడు కూడా సప్లై పెరిగి డిమాండ్ తగ్గుతుందని, దానివల్ల ధరలు కూడా తగ్గుతాయని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునే ఉద్దేశంతో టీటీ ధరల స్థిరీకరణలో ప్రతినిత్యం మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, రైతులకు ధరలు తగ్గకుండా ఉండేవిధంగా ధరల స్థిరీకరణకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగిందని, అందులో భాగంగానే తాను మలక్‌పేట మార్కెట్‌లో పర్యటించి పలు సూచనలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

సైదాబాద్, ఫిబ్రవరి 13: మలక్‌పేట నియోజకవర్గ పరిధిలోని చార్మినార్, అంబర్‌పేట మండలాల పరిధిలోని ప లు ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కోటి 74 లక్షల 20వేల 1084 విలువైన 174 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను గురువారం పాతబస్తీ ఫంజేషాలోని ఎమ్మెల్యే కా ర్యాలయంలో మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అందజేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పేద ప్రజలు సంక్షేమ పథకాల ను సద్వినియోగం చేసుకోవాలని, వా రు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంబర్‌పేట, తహసీల్దార్‌లు నిహారిక, మహమ్మద్ మన్సూర్ అలీ, ఆర్ఐలు అరుణ, మహమ్మద్ రిజ్వాన్ పాల్గొన్నారు

చికిత్స పొందుతున్న రోడ్డు ప్రమాద బాధితుడు

ఎల్బీనగర్ ఫైబర్ 13: కుంభమేళాకు నగరం నుంచి వెళ్ళి తిరుగు ప్రయాణంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జబల్ పూర్ సిహోరా వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ వాసులు 7మంది మృతి చెందగా, ఇద్దరు తీవ్రంగా గా యపడ్డారు. గాయపడిన వారిలో ఒకరు హైదరాబాద్ చైతన్యపురి మారుతీనగర్‌కు చెందిన నవీన్‌చారి మధ్య ప్రదేశ్‌లో చికిత్స పొందుతున్నాడు. అయితే నవీన్‌ను గురువారం కొత్తపేట సాయి సంజీవని హాస్పిటల్‌కు కుటుంబ సభ్యులు తీసుకువచ్చి చికిత్స అందిస్తున్నారు.

ఎక్కువ సమయం చదువుపైనే ఉంచండి



రాచూలూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పలు సూచనలు చేస్తున్న రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ స్కూ ల్ ఎడ్యుకేషన్ నరసింహారెడ్డి

కందుకూరు. ఫిబ్రవరి 13 : దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందనేది ముమ్మాటికి నిజమని రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నరసింహారెడ్డి తెలిపారు. గురువారం రాచులూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి.. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైనదని, ఈ దశలో ప్రతి ఒక్కరు చదువుపై ఏకాగ్రత నిలిపి ముందుకు సాగాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ ఎక్కువ సమయం చదువుపై ఉంచాలని సూచించారు. పాఠశాలలో స్మార్ట్ క్లాస్ రూమ్స్ జరుగుతున్న తీరును తెలుసుకున్నా రు. ఆయా విషయాల్లో విద్యార్థుల అభ్యసన తీరును పలు ప్రశ్నలు వేసి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఈ నెల రోజులు అత్యంత కీలకమైనటువంటి సమయమని గుర్తు చేశారు. ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు అల్పాహారం అందుతుందా ..లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న సౌకర్యాలను సక్రమంగా వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. ఉపాధ్యాయులకు విద్యకు సంబంధిత విషయాలపై తగు సూచనలు చేస్తూ...ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు. అనంతరం మధ్యాహ్న భోజనం అమలవుతున్న తీరును పర్యవేక్షించారు. ఆయన వెంట జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు, మండల విద్యాధికారి నరసింహ, ప్రధానోపాధ్యాయులు దేవేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న

ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి

ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న

హయత్‌నగర్, ఫిబ్రవరి 13 : ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్టీసీ ఏజేసీ చైర్మన్, ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్రటరీ ఈదురు వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం హయత్‌నగర్ డిపో-1, డిపో-2లను డిపో జేఏసీ నాయకులు ఆమనగంటి వెంకన్న అధ్యక్షతన స్టేట్ జేఏసీ నాయకులు సందర్శించి.. సమ్మెపై కార్మికులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా ఆర్టీసీ కార్మికుల పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా మారిందన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి గత ప్రభుత్వం గెజిట్ జారీచేసి రెండేళ్లు కావస్తున్నా అపాయింటెడ్ డేట్ ప్రకటించడానికి ఎందుకు జాప్యం చేస్తున్నదో ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదన్నారు. ఆర్టీసీని అంతం చేయడానికి ప్రైవేట్ ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొచ్చి ప్రైవేట్ పరం చేయడానికి కుట్రకు పూనుకుంటుందని మండిపడ్డారు. 2017 వేతన సవరణకు సంబంధించిన అలవెన్సులు అమలు చేయాలని, 2025లో మరో వేతన సవరణకు సమయం సమీపిస్తోందని, ప్రభుత్వ యాజమాన్యాలు అవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నాయని వివరించారు. దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆర్టీసీ కార్మిక సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి దశల వారీగా పోరాటాలు నిర్వహించిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చేస్తున్న జాప్యాన్ని, యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో జరగబోయే సమ్మెలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల్లో యూనియన్లకు అతీతంగా కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ థామస్ రెడ్డి, జేఏసీ కోకన్వీనర్ కత్తుల యాదయ్య, డీకేరావు, అచ్చాలు, చంద్రయ్య, యాదయ్య, శ్రీనివాస్, లక్ష్మయ్య, సతీశ్, సంజీవ్, ఆనందయ్య, కేశర్ రెడ్డి, సురేందర్, నాగరాజు, శేఖర్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఇది కాంగ్రెస్ ప్రభుత్వమా? సర్వేల ప్రభుత్వమా?

ఆర్కేపురం, ఫిబ్రవరి 13 : తెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? సర్వేల ప్ర భుత్వమా? అని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ అన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డుల కోసం మీ-సేవ కేంద్రంలో తీసుకుంటున్న దరఖాస్తులను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క సంవత్సర కాలంలో ఆరు గ్యారెంటీలు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు, కులగణన, రేషన్ కార్డుల దరఖాస్తులు అని ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం చేసే ఈ సర్వేలతో, దరఖాస్తులతో ప్రజలకు న్యాయం జరగడం లేదు కానీ.. ప్రైవేట్ సెంటర్లు ప్రజలను దోచుకుంటున్నాయన్నారు. మీ- సేవ సెంటర్‌కు వెళ్తే అక్కడ ఉన్న ప్రజలు సీఎం రేవంత్‌రెడ్డిని తీవ్ర పదజాలంతో దూషిస్తుంటే పరిపాలన ఏవిధంగా ఉందో అర్థం అవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పాలనపై దృష్టిపెట్టి ..ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకోవాలన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మూడోసారి పట్టుబడిన వ్యక్తికి జైలు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 13: డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మూడోసారి పట్టుబడిన ఓ వ్యక్తికి న్యాయమూర్తి రెండు రోజుల జైలు శిక్షను విధించారు. ఈ సంఘటన ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీసులు ఈనెల 11న సాయంత్రం ఎల్బీనగర్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా, నాగోల్‌కు చెందిన ఎస్.చంద్రన్న(33) బైక్‌పై అటువైపునకు రాగా పోలీసులు అతడికి డీడీ తనిఖీ నిర్వహించారు. బ్రీత్ అనలైజర్‌లో అతను మద్యం సేవించినట్టు తేలింది. చంద్రన్న పూర్తి వివరాలను పరిశీలించగా మద్యం తాగి వాహనం నడుపుతూ మూడవసారి పట్టుబడినట్లు తేలింది. చంద్రన్నను ఈనెల 12న 6వ స్పెషల్ ఎంఎం కోర్టు, ఎల్బీనగర్‌లో హాజరపరిచారు. మద్యం సేవించి మూడవసారి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డ చంద్రన్నకు జడ్జి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. జనవరి నుంచి ఫిబ్రవరి 12 వరకు ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం సేవించి 604 మంది పట్టుబడినట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరుపరచగా 13 మందికి ట్రాఫిక్ డ్యూటీ, ఇద్దరికి రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించారని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి రూ. 8,02,500 లక్షల జరిమానా విధించడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోవద్దన్నారు.

టీబీని ముందస్తుగా గుర్తిస్తే నివారణ సులభం

బండ్లగూడలోని జీఎస్ఐటీఐ కార్యాలయ ప్రాంగణంలో టీబీ సెల్ సహకారంతో ఉద్యోగులకు ని-క్షయ్ శివిర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

మన్సూరాబాద్, ఫిబ్రవరి 13: టీబీని 2025 చివరి నాటికి పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు భాగస్వాములు కావడం అభినందనీయమని జీఎస్ఐ టీఐ హెడ్, డీడీజీ డాక్టర్ రవి అన్నారు. ఎల్బీనగర్, నాగోల్ బండ్లగూడలోని జీఎస్ఐ టీఐ కార్యాలయం ప్రాంగణంలో గురువారం రంగారెడ్డి జిల్లా టీబీ సెల్ ఆధ్వర్యంలో ని-క్షయ్ శివిర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ.. టీబీ ని ర్మూలన కోసం వందరోజుల ప్రచారంలో భాగంగా జీఎస్ఐ టీఐలో నిర్వహిస్తున్న స్క్రీనింగ్ క్యాంపుకు ఉద్యోగులు సహకరించాలన్నారు. టీబీని ముందస్తుగా గుర్తించడం వల్ల వ్యాధిని నివారించడం సులభం అవుతుందని తెలిపారు. టీబీ ప్రాణాంతకమైన వ్యాధి కాదని మొదటి దశలోని గుర్తించి చికిత్స తీసుకున్నట్లయితే ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జి ల్లా టీబీ సెల్ డాక్టర్ అయేషా, డాక్టర్ ఆదిత్య, డాక్టర్ వాసు ప్రసాద్, డాక్టర్ విల్సన్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, ఫిబ్రవరి 13 : లక్ష్మీనగర్ కాలనీ, వాంబే కాలనీ, కొత్తపేట్, హనుమాన్‌నగర్, రాక్‌టౌన్, వి.గార్డ్ 11కేవీ ఫీడర్‌ల పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ రామకృష్ణ తెలిపారు. లక్ష్మీనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఎస్ఆర్ఎల్ కాలనీ, నాగేశ్వర్‌రావు కాలనీ, సత్యానగర్, గౌడ్స్ కాలనీ పరిసర ప్రాంతాల్లో, వాంబే కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు సౌత్‌ఎండ్ పార్కు, పాత్రికేయనగర్, కాస్మోప్యాలిటీషన్ కాలనీ, స్వాతిగార్డెన్ పరిసర ప్రాంతాల్లో, కొత్త పేట్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు కొత్తపేట్ విలేజ్ పరిసర ప్రాంతాల్లో, హనుమాన్‌నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 4:30 వరకు హనుమాన్‌నగర్, విద్యుత్‌నగర్, వికాస్‌నగర్ పరిసర ప్రాంతాల్లో, రాక్‌టౌన్ ఫీడర్ పరిధిలో రాక్‌హిల్స్, రాక్‌టౌన్, విశాలాంధ్ర పరిసర ప్రాంతాల్లో, వి-గార్డ్ ఫీడర్ పరిధిలో వాంబే కాలనీ, మన్సూరాబాద్, విశాలాంధ్ర, రాక్‌టౌన్, బిగ్ బజార్ వెనుక ప్రాంతం, బాలాజీనగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

మద్యం తాగించి.. ఉంగరం అపహరణ నిందితుడు అరెస్ట్

సైదాబాద్, ఫిబ్రవరి 13: మద్యం తాగించి, మత్తులో ఉన్న అతనిపై దాడిచేసి బంగారు ఉంగరం, సెల్‌ఫోన్ లాక్కెళ్లిన నిందితుడిని సైదాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సైదాబాద్ డివిజన్ ఏసీపీ వెంకన్న నాయక్ , ఇన్‌స్పెక్టర్ కె. రాఘవేందర్, డీఐ ఆనంద్ కుమార్‌లతో కలిసి వివరాలను వెల్లడించారు. మల్లాపూర్, ఇందిరా నగర్ కాంప్లెక్స్‌కు చెందిన పాత నేరస్థుడు మాల తిరుపాలు ఆటో డ్రైవర్. అతనిపై సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు, ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మర్డర్ కేసు, ఎల్బీనగర్, చైతన్యపురి పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా కేసులు నమోదై ఉన్నాయి. ఆదివారం సాయంత్రం సైదాబాద్ ఎల్‌సీహెచ్ కాలనీకి చెందిన గోవర్ధన్‌చారి తన ద్విచక్ర వాహనాన్ని రిపేరు కోసం చంపాపేట భారత్ గార్డెన్ ఎదురుగా ఉన్న మెకానిక్‌కు ఇచ్చి నిలిచి ఉన్నాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన మాల తిరుపాలు అతనితో పరిచయం ఉన్నట్లుగా నటిస్తూ ఈరోజు నా బర్త్ డే ఉంది, మద్యం తాపిస్తానని వైన్‌షాప్‌కు తీసుకువెళ్లాడు. గోవర్ధన్ చారి మద్యం తాగిన తర్వాత అతనిపై దాడిచేసి సెల్‌ఫోన్, చేతికున్న అర తులం బంగారు ఉంగరాన్ని లాక్కొని వెళ్లిపోయాడు. రాత్రి వరకు గోవర్ధన్ చారి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించగా వైన్‌షాప్ సమీపంలో పడి ఉన్నాడు. చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని.. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి సెల్‌ఫోన్, బంగారు ఉంగరాన్ని స్వాధీనం పరుచుకొని రిమాండ్‌కు తరలించారు. కేసును ఛేదించిన డీఐ ఆనంద్ కుమార్, క్రైమ్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. పీజీడీబీఎం, పీజీడీఎం, పీజీడీఈఎల్టీ తదితర కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు.

పాడిగింపా.. ఎన్నికలా..!

నేటితో ముగిసిన పీఏసీఎస్ పాలకవర్గం గడువు..

ఇంకా ఏ నిర్ణయం ప్రకటించని ప్రభుత్వం

కందుకూరు, ఫిబ్రవరి, 13 : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల(పీఏసీఎస్) పాలకవర్గాల కాలపరిమితి నేటితో ముగిసింది. వారి పదవీ కాలాన్ని పొడిగిస్తారా, లేక ప్రత్యేక అధికారుల పాలన కొనసాగిస్తారా.. అనే చర్చ కొనసాగుతున్నది. సర్పంచుల పదవీ కాలం ముగిసి సంవత్సరం గడుస్తోంది. అదే విధంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీకాలం ముగిసి ఆరు నెలలు గడుస్తోంది. కానీ వాటికి ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించలేదు. దీంతో సహకార సంఘాల ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించకపోవచ్చని ప్రజల్లో అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదు. కాగా.. మండలానికి మూడు సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. దీంతో మండలంలో కందుకూరుతో పాటు నేదునూరు, రాచులూరు సహకార సంఘాలు ఏర్పాటు చేయడానికి అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపింది. అయినా ప్రభుత్వం నుంచి ఇప్పటికీ స్పష్టత రాలేదు. నూతన సంఘాల ఏర్పాటుకు ప్ర భుత్వం ఆమోదం తెలిపిన తర్వాత ఆయా సంఘాల పరిధిలోని రైతులను కొత్త సంఘాల్లో చేర్చి సభ్యత్వం ఇస్తారు. డైరెక్టర్లవారీగా ఓటర్ల జాబితాను రూపొందించాల్సి ఉంటుంది. ఈ తతంగం పూర్తి చేయడానికి కనీసం నాలుగు నుంచి ఆరు నెలలు పడుతుంది. గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు జెడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహిస్తే కానీ సహకార ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదు. దీంతో రైతులకు విస్తృత సేవలు అందించి సహకార సంఘాల పాలకవర్గం పదవీకాలం పొడిగిస్తారా , ప్రత్యేక అధికారులను నియమిస్తారా, అనే విషయంపై ప్రభు త్వం నుంచి ఇంకా స్పష్ట త రాలేదు. ఓటర్ల జాబితా రూపకల్పన ఇప్పటివరకు మొదలు కాలేదు. దీంతో ఆరు నెలలు గడిస్తేకానీ ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుందని స్పష్టంగా కనబడుతోంది.

ఎన్నికలు నిర్వహించాలి...

రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి. సహకార సంఘాల పాలకవర్గాల కాలపరిమితి ముగియడంతో, రైతులకు ఇబ్బందులు తలెత్తుతాయి. సకాలంలో వారికి ఎరువులు, విత్తనాలు అందించడం పాలకవర్గాలతోనే సాధ్యమవుతుంది. అధికారులతో రైతులు ఇబ్బందులు పడతారు. అందు కోసం ఎన్నికలు నిర్వహించడమే సబబు.

– దేవరశెట్టి చంద్రశేఖర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కందుకూర్

జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్య కేంద్రమైన ప్రొఫెసర్ జి.రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సీడీఈ) అందించే ఎంబీఏ కోర్సు పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ మొద టి, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ.1,000 చొప్పున చెల్లించి ఈ నెల 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫలితాలపై చాలెంజ్ వాల్యుయేషన్కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్కు రూ.10,000 చొప్పు న చెల్లించి వచ్చే నెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

జల్సాల కోసం దొంగతనాలు

ఇద్దరు అరెస్ట్..జువైనల్‌హోంకు బాలుడు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 13: ఓ వ్యక్తిని బెదిరించి దొంగతనానికి పాల్పడిన కేసులో ఇద్దరు పాత నేరస్తులను ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేశారు. వీరికి సహకరించిన మైనర్‌ను జువైనల్ హోమ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట మండలం, దొంగ లింగాల గ్రామానికి చెందిన కేత్రావత్ నవీన్ కుమార్(20) ప